ChimataMusic.com
Patha Patala Parnasala

# గాలికదుపులేదు.. కడలికంతులేదు

చిత్రం: ఇది కథ కాదు (1979)

పాడినవారు: జానకి

సంగీతం: ఎమ్మెస్. విశ్వనాథన్

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

ఆఆ అ.. ఆఆ అ.. ఆఆఆ అ.. ఆ ఆ ఆ ఆ.. అ అ అ.. అ అ ఆ

అ అ అ.. అ అ ఆ

గాలికదుపులేదు.. కడలికంతులేదు

గంగ వెల్లువ కమండలంలో ఇమిడేదేనా

ఉరికే మనసుకు గిరి గీస్తే అది ఆగేదేనా

ChimataMusic.com
Patha Patala Parnasala

గాలికదుపులేదు.. కడలికంతులేదు

గంగ వెల్లువ కమండలంలో ఇమిడేదేనా

ఉరికే మనసుకు గిరి గీస్తే అది ఆగేదేనా

చరణం 1:

సనిస స.. సరి సరి సరి రిస సని.. సనిస స.. సరి సరి సరి రిస సని

సనిస స.. సరి సరి సరి రిస సని.. సనిస స.. సరి సరి సరి రిస సని

ఆ నింగిలో మబ్బునై పాడనా పాటలు ఎన్నో

ఈ నేలపై నెమలినై ఆడనా ఆటలు ఎన్నో

తుళ్ళి తుళ్ళి గంతులు వేసే లేడి కేది కట్టుబాటు

మళ్ళీ మళ్ళీ వసంతమొస్తే మల్లె కేల ఆకుచాటు

గాలికదుపులేదు.. కడలికంతులేదు

గంగ వెల్లువ కమండలంలో ఇమిడేదేనా
ఉరికే మనసుకు గిరి గీస్తే అది ఆగేదేనా

చరణం 2:
ఓ తెమ్మెరా.. ఊపవే ఊహల ఊయల నన్ను
ఓ మల్లికా.. ఇవ్వవే నవ్వుల మాలిక నాకు
తల్లి మళ్ళీ తరుణయ్యింది.. పువ్వు పూసి మొగ్గయ్యింది
గుడిని విడిచి వేరొక గుడిలో ప్రమిదనైతే తప్పేముంది

గాలికదుపులేదు.. కడలికంతులేదు
గంగ వెల్లువ కమండలంలో ఇమిడేదేనా
ఉరికే మనసుకు గిరి గీస్తే అది ఆగేదేనా
అ అ ఆ ఆ అ అ..
అ అ ఆ ఆ అ అ

ChimataMusic.com
Patha Patala Parnasala